క్లుప్తంగా

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ


శ్రీనివాసుడి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజలు చేస్తున్న భక్తులు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని మొయిద గ్రామంలో గల వేంకటేశ్వర ఆలయంలో శనివారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువ జాము నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి సన్నిధిలో శ్రీనివాసుడి కల్యాణ మహోత్సవం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పెనుమత్స సంతోష్‌బాబు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వెయిట్‌లిఫ్టర్ ఆదినారాయణకు సత్కారం


వెయిట్ లిఫ్టర్ ఆదినారాయణను అభినందిస్తున్న చాన్సలర్ జీఎస్ఎన్ రాజు, తదితరులు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని టెక్కలి సెంచూరియన్ వర్సిటీలో బీబీఏ చదువుతున్న ఆదినారాయణను యూనివర్సిటీ ప్రతినిధులు శనివారం ఘనంగా సత్కరించారు. ఇటీవల అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో జరిగిన ఖేలో ఇండియా పోటీల్లో ఆదినారాయణ వెయిట్‌లిఫ్టింగ్ 81 కిలోల విభాగంలో రజత పతకం సాధించాడు. ఈ నేపథ్యంలో చాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు, వీసీ ప్రొఫెసర్ ప్రశాంతకుమార్ మహంతి సత్కరించి నగదు ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పల్లవి, సిబ్బంది పాల్గొన్నారు.

అభినందనలు


సూపరింటెండెంట్ అప్పలనాయుడును అభినందిస్తున్న డాక్టర్ జయచంద్రనాయుడు, తదితరులు

విజయనగరం ఫోర్ట్: సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సంబంగి అప్పలనాయుడును ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం. జయచంద్రనాయుడు శనివారం ఆయన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలియజేసిన వారిలో ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్, కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్, సర్వజన ఆస్పత్రి రేడియాలజీ హెచ్‌ఓడీ ప్రసాద్, ఈఎన్‌టీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.అజయ్‌కుమార్, పాల్గొన్నారు.

ఆలోచించి ఓటెయ్యాలి..


ఆర్టీసీ కాంప్లెక్ ప్రాంగణంలో ఓటరుకు అవగాహన కల్పిస్తున్న మానవ హక్కుల వేదిక ప్రతినిధులు

విజయనగరం అర్బన్: ఆలోచించి ఓటేసి ఉన్నత భావాలున్న ప్రతినిధులను ఎన్నుకున్నపుడే ప్రజాస్వామ్య పాలన సాధ్యమని మానవ హక్కుల వేదిక ప్రతినిధులు అన్నారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపడుతున్నారు. ఇందులో భాగంగా శనివారం స్థానిక ఆర్‌టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో ఓటు హక్కు వినియోగంపై ప్రజలను చైతన్య పరిచారు. అలాగే పట్టణంలోని కోట జంక్షన్, గంటస్తంభం కూడళ్లలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో మానవ హక్కుల వేదిక రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కేవీ జగన్నాథరావు, శ్రీకాకుళం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కూన రాము, జి.కొండయ్య, పీవీ సురేష్, బి.గోపి పాల్గొన్నారు.

కోలగట్ల గెలుపు తథ్యం..


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కౌన్సిలర్లు

విజయనగరం: ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో శాసనసభ్యుడిగా కోలగట్ల వీరభద్రస్వామి గెలుపు ఖాయమని వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు తెలిపారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ ఫలాలు.. స్థానికంగా ఎమ్మెల్యే కోలగట్ల చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించి మద్దతు కోరుతామన్నారు. నగర అభివృద్ధికి కోలగట్ల ఎంతోకృషి చేసిన విషయం ప్రతి ఒక్కరికీ తెలుసునని చెప్పారు. వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి వెళ్లడానికి పలువురు సిద్ధంగా ఉన్నారని వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బొబ్బాది త్రినాథరావు, తాత్రాజు కృష్ణ, తులసిరావు, కరణం గంగాధర్, పిలక శ్రీనివాసరావు, కంది అప్పారావు, మధుసూదనరావు, కరణం రమణారావు, గంటా సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వానికి అండగా ఉండండి..

- కోలగట్ల వీరభద్రస్వామి
- ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

విజయనగరం: ఇచ్చిన మాటకు కట్టుబడి నవరత్నాల పేరిట ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని విజయనగరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి కోరారు. నగరంలోని 39వ డివిజన్ అలకానంద కాలనీ నుంచి శనివారం ప్రారంభమైన ఎన్నికల ప్రచారంలో కోలగట్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు కోలగట్లకు హారతులిచ్చి స్వాగతం పలికారు. 4 సంవత్సరాల 10 నెలల కాలంలో ముఖ్యమంత్రి అందించిన సంక్షేమ పథకాలు, నగరంలో తాను చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ కోలగట్ల ఓటర్లను అభ్యర్థించారు. నగరాభివృద్ధికి కృషి చేసిన కోలగట్లను మరోసారి గెలిపించుకుంటామని పలువురు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ.. మాటతప్పని, మడమతిప్పని నేతగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందించారన్నారు. సాధ్యం కాని వాగ్దానాలు చేస్తూ ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు వస్తున్నాడని తెలిపారు. ఇద్దరి మధ్య తేడా గమనించి ప్రజలు ఓటు వేయాలని కోరారు. కోలగట్ల వీరభద్రస్వామి నేతృత్వంలో నగరంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ వింత ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ డివిజన్ అభివృద్ధి చెందడం వెనుక కోలగట్ల కృషి ఉందన్నారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికలలో పార్లమెంట్ సభ్యుడిగా బెల్లాన చంద్రశేఖర్‌ను, శాసన సభ్యుడిగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ వి. విజయలక్ష్మి, బీసీ సంఘ నాయకుడు మజ్జి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.


నగరంలోని 39వ డివిజన్‌లో ఓటరుకు నమస్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

వైఎస్సార్‌సీపీని ఆదరించాలి


ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల: ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్‌సీపీని ఆదరించాలని వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి 8,9 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు హయాంలో పేదలకు ఒక మంచి పని కూడా చేయలేదన్నారు. ప్రస్తుతం అమలు కాని హామీలతో కూటమి మేనిఫెస్టో విడుదల చేసిందన్నారు. ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నగర పంచాయతీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, ఏఎంసీ చైర్‌పర్సన్ చిక్కాల అరుణకుమారి, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, కౌన్సిలర్లు బూర సుజాత, మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు, చిక్కాల సంతోష్‌కుమార్, చిక్కాల సుమతి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గంటా సతీష్, బైరెడ్డి నాగేశ్వరరావు, బైరెడ్డి లీలావతి, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు కారుకొండ హరీష్, నాయకులు బూర సత్యనారాయణ, పైల మురళి, చిక్కాల రవి, తదితరులు పాల్గొన్నారు.


డెంకాడ ప్రచార సభలో మాట్లాడుతున్న నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుండ అప్పలనాయుడు


సభలో పాల్గొన్న ప్రజలు

జగన్ ప్రభంజనంలో కూటమి కొట్టుకుపోతుంది

- నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

డెంకాడ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభంజనంలో కూటమి అభ్యర్థులు కొట్టుకుపోతారని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని డెంకాడ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పింఛన్‌దారుల కష్టాలకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కారణమని ఆరోపించారు. అవ్వాతాతలకు ఇంటి వద్దే వలంటీర్ల ద్వారా పింఛన్ డబ్బులు పంపిణీ చేయాలంటే జగన్ మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎన్టీఆర్ పేరిట తారక రామతీర్థసాగర్ రిజర్వాయర్‌ను దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి మంజూరు చేస్తే, ఆయన కుమారుడు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పూర్తి చేయాలన్న సంకల్పంతో పని చేస్తున్నారని చెప్పారు. రిజర్వాయర్ ద్వారా డెంకాడ, భోగాపురం, పూసపాటిరేగ మండలాలకు సాగునీటితో పాటు విజయనగరానికి తాగునీరు కూడా సరఫరా అవుతుందని తెలిపారు. సంక్షేమపాలనకు ప్రతి ఒక్కరూ మద్దతిచ్చి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో ఐటీ విభాగం జోన్–2 ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్, యువజ నాయుడు బడ్డుకొండ ప్రదీప్, ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, డెంకాడ పీఏసీఎస్ అధ్యక్షులు రొంగలి కనకసింహాచలం, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, సర్పంచ్ పతివాడ గౌరి, వైఎస్సార్‌సీపీ నాయకులు సురేష్, పాండ్రంకి ఆదినారాయణ, సిరికి అప్పారావు, కోరాడ నాగభూషణం, గోపాలకృష్ణ, అప్పలనాయుడు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం జగనన్న అజెండా

- ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు


యవకులతో కలిసి ఉత్సహంగా బైకు ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి

భోగాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల సంక్షేమమే అజెండగా సంక్షేమ పథకాలు రూపొందించి అర్హులకు అందజేశారని ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి కందుల రఘుబాబు, మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ముంజేరు, జగ్గయ్యపేట గ్రామాల్లో ఎమ్మెల్యే బడ్డుకొండ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యవకులు బైక్ ర్యాలీతో, మహిళలు హారతులతో స్వాగతం పలికారు. స్థానిక సర్పంచ్ పూడిక నూకరాజు, పిడుగు రాంబాబు, తదితరులతో కలిసి బడ్డుకొండ ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో బడ్డుకొండ మాట్లాడుతూ..ఇచ్చిన మాటకు కట్టుబడిన వ్యక్తి ఒక్క జగన్ మోహన్‌రెడ్డి మాత్రమేనని చెప్పారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు తాజాగా మరిన్ని సంక్షేమ పథకాలతో కొత్త మేనిఫెస్టో విడుదల చేశారని తెలిపారు. ప్రస్తుత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలవడం ఖాయమన్నారు. 20 సంవత్సరాల కిందట వ్యాపారం పేరుతో ఈ ప్రాంతానికి వచ్చిన జనసేన అభ్యర్థి లోకం నాగమాధవి వందల ఎకరాలు స్వాహా చేసిందని ఆరోపించారు. ఓటర్లు ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పడాల భాను ప్రకాష్, ఉప్పాడ శివారెడ్డి, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, బైరెడ్డి ప్రభాకరరెడ్డి, పిడుగు ఆదినారాయణ, జక్కంపూడి రాంబాబు, శీరపు గురునాథ్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న కోలగట్ల , బెల్లానలను గజమాలతో సత్కరిస్తున్న స్థానికులు


సభకు హాజరైన స్థానికులు

ఓటు అడిగే అర్హత వైఎస్సార్‌సీపీకే ఉంది..

విజయనగరం: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసి ప్రజల మన్ననలు పొందిన వైఎస్సార్‌సీపీకే ఓటు అడిగే అర్హత ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపీ అభ్యర్థిబెల్లాన చంద్రశేఖర్ అన్నారు. నగరంలోని 45, 46, 44, 41, 40 డివిజన్ లలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలలో ఇరువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలలో కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పాలన సాగిందన్నారు. నగరభివృద్ధికి ఎంతో కృషి చేశానని తెలిపారు. కరోనా సమయంలో అవసరమైన ప్రతి ఒక్కరికీ సహాయ సహకారాలు అందించామన్నారు. ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలోనే వచ్చే నాయకులకు ప్రజల కష్టసుఖాలు తెలియవన్నారు. తాము అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని, ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా కోలగట్లను, ఎంపీగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమాలలో మేయర్ వి. విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్, జోనల్ ఇన్‌చార్జ్‌లు కొసర నారాయణ, తమ్ము, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు సైలాడ ఈశ్వరమ్మ, తాళ్లపూడి సంతోషికుమారి, బోనెల ధనలక్ష్మి, సుంకరి నారాయణస్వామి, బొద్దూరు గోవిందమ్మ, సైలాడ సత్యనారాయణ, నాయకులు తాళ్లపూడి పండు, బొద్దూరు లక్ష్మణరావు, రవణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పెనుమత్స


కొత్తపేటలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

నెల్లిమర్ల రూరల్: అధికారంలోకి రావాలనే లక్ష్యంతో ఆచరణ సాధ్యం కాని హామీలను గుప్పించి ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు అండ్ కో వస్తున్నారని, వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు అన్నారు. మండలంలోని గొర్లిపేట, సీతారామునిపేట, కొత్తపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలను మోసం చేయడం జగన్ మోహన్‌రెడ్డికి చేతకాదని.. ఆచరణకు సాధ్యమైన హామీలే ఇచ్చి తన నిబద్ధతను చాటుకున్నారన్నారు. అదే చంద్రబాబు గత ఎన్నికల్లో సుమారు 600 హామీలిచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదని.. మళ్లీ మరోసారి మోసపూరిత హామీలతో వస్తున్నారని తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా మెలిగి ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, సర్పంచ్ అట్టాడ శ్రీనివాసరావు, నాయకులు రాంబార్కి రామారావు, నడుపూరి పరిసినాయుడు, పిన్నింటి శ్రీను పాల్గొన్నారు.

కోలగట్ల విజయానికి కృషి


డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిని గజమాలతో సత్కరిస్తున్న లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

- మద్దతు తెలిపిన 200 మంది లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

విజయనగరం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయనగరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల విజయానికి కృషి చేస్తామని ది లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ మేరకు నగరానికి చెందిన 200 మంది లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు కోలగట్ల వీరభద్రస్వామిని శనివారం కలిసి సంఘీభావం తెలిపి, గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కోలగట్లను మరోసారి శాసనసభ్యుడిగా గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు తనకు మద్దతుగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ, నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దిన సంతృప్తి తనకు ఉందన్నారు. లారీ ఓనర్స్ అసోసియేషన్‌కు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో అన్నివర్గాల అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగుతోందని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ అక్బర్, నాని, గౌరవాధ్యక్షులు ఆంజనేయులు, చల్ల శ్రీను, కోశాధికారి బాలి శేఖర్, ఉపాధ్యక్షుడు అమర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో కోలగట్లకే మా మద్దతు

విజయనగరం: నగర అభివృద్ధికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన కోలగట్ల వీరభద్రస్వామికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని భవన నిర్మాణ కార్మికులు వెల్లడించారు. ఈ మేరకు జక్కంపూడి శ్రీనివాసరావు నేతృత్వంలో 100 కుటుంబాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులు కోలగట్లను కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జక్కంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ, నిరంతరం ప్రజాసేవకై పరితపిస్తున్న కోలగట్లను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్, భవన నిర్మాణ కార్మిక సంఘ ప్రతినిధులు జె. గోవిందరావు, కె.సురేష్, తదితరులు పాల్గొన్నారు.


డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిని కలిసి సంఘీభావం తెలుపుతున్న భవన నిర్మాణ కార్మికులు

తూకంలో తేడాలొస్తే చర్యలు


పెదతాడివాడ ఎండీయూ వాహనాన్ని తనిఖీ చేస్తున్న లీగల్ మెట్రాలజీ అధికారులు

డెంకాడ: తూకంలో తేడాలొస్తే చర్యలు తప్పవని లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ ఎం.దామోదరనాయుడు అన్నారు. మండలంలోని పెదతాడివాడ రేషన్‌డిపో, ఎండీఎం వాహనాలను లీగల్ మెట్రాలజీశాఖ అధికారులు శనివారం తనిఖీ చేశారు. పెదతాడివాడలో ఎండీయూ ఆపరేటర్ కార్డుదారునికి ఇచ్చిన 15 కిలోల బియ్యాన్ని అందరి సమక్షంలో తూకం వేయగా 14 కిలోలు మాత్రమే వచ్చాయి. దీంతో అతడిపై కేసు నమోదు చేశారు. గుణుపూరు, చొల్లంగిపేట, పినతాడివాడ, డెంకాడ, బేతనాపల్లి, గుండాలపేట, బిల్లాం గ్రామాల్లో అధికారులు తనిఖీలు చేశారు. కిరాణీ వ్యాపారస్తులపై మూడు కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.ప్యాకేజీ వస్తువులు ఎంఆర్‌పీకే అమ్మాలని సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు..


25వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

- డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విజయనగరం: కూటమి పేరుతో ఎంతమంది కలిసి వచ్చినా జగనన్న విజయాన్ని అడ్డుకోలేరని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల శ్రావణి అన్నారు. నగరంలోని 25వ డివిజన్ మంగలవీధి, రంగాలవీధి, తదితర ప్రాంతాలలో శనివారం ఉదయం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరోరారు. స్థానిక నాయకులు యడ్ల రాజేష్, భాస్కరరావు మాట్లాడుతూ, ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి హయాంలో నగరం ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి బడుగు బలహీనవర్గాలను సంక్షేమ పథకాలతో ఆదుకున్నారన్నారు. తమ డివిజన్‌లో ఎన్నడూ లేనంత అభివృద్ధి జరిగిందని తెలిపారు. మరోసారి కోలగట్లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆదారి నగేష్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఆదారి రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

చీపురుపల్లి: వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల కోసం నిర్వహిస్తున్న శ్రీమద్భగవద్గీత, నైతిక విద్య, హైందవ ధర్మ విషయ బోధనా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని గీతా సత్సంగ్ సేవా సభ్యులు కోరారు. పట్టణంలోని కొత్తగవిడివీధిలో గల గీతా మందిరంలో ఈ నెల 26 వరకు నిర్వహించనున్న తరగతులను శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఇరవై రోజుల శిక్షణ పూర్తయిన తర్వాత 27వ తేదీన విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను సత్సంగ్ తరగతులకు పంపించాలని కోరారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

నెల్లిమర్ల: ఉద్యోగులు పోస్టల్‌బ్యాలెట్ వినియోగించుకోవాలని ఆర్‌ఓ ఎం. నూకరాజు కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకోవాలని కోరారు. స్థానిక సీకేఎం ప్రభుత్వ కళాశాల ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద పోస్టల్‌బ్యాలెట్ అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎలక్షన్ ఆర్డర్ కాపీ, ఓటరు గుర్తింపు కార్డు తీసుకుని ఓటు వేసేందుకు ఫెసిలిటేషన్ సెంటర్‌కు నేరుగా వెళ్లి ఓటు వినియోగించుకోవాలని కోరారు.